అందోలు-జోగిపేట లో అధికార పార్టీదే చైర్మన్ పీఠం

- గత రెండు పర్యాయలుగా కొనసాగుతున్న ఆనవాయితీ
- ఈసారి కూడా అధికార పార్టీదే చైర్మన్ పీఠం అంటున్న పుర ప్రముఖులు
- చైర్మన్ పదవి సెంటిమెంట్ పై పట్టణంలో జోరుగా చర్చ
- అందోలులో మంత్రి చేపట్టిన పనులతో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకే
- నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇంటింటికి జోరుగా ప్రచారం మొదలెట్టిన పోటీదారులు

దశ, ఆందోల్- జోగిపేట సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లో ప్రస్తుతం జరుగుతున్న అందోల్ జోగిపేట్ మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠం అధికార కాంగ్రెస్ పార్టీనే దక్కించుకుంటుందనే చర్చ పట్టణంలో జోరుగా కొనసాగుతోంది. అందోలుజోగిపేటలో అధికార పార్టీకి చెందిన వారే చైర్మన్ పీఠం దక్కించుకోవడం గత రెండు పర్యాయాలుగా ఆనవాయితీగా వస్తుంది. 2014లో దామోదర రాజనర్సింహ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఉన్నప్పుడు అందోలుజోగిపేటకు మొదటిసారి నగర పంచాయతీ ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 13, టిఆర్ఎస్4, టిడిపి 2, బిజెపి 1 వార్డుల్లో గెలుపొందగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కవిత సురేందర్ గౌడ్ చైర్మన్, తుడుం రాములు వైస్ చైర్మన్ ల పదవులు దక్కించుకున్నారు.

అందోలుజోగిపేట మున్సిపాలి టీగా మారిన తర్వాత జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 13, స్వతంత్రులు 1, కాంగ్రెస్ 6 వార్డుల్లో గెలవగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన గూడెం మల్లయ్య చైర్మన్ గా, డేవిడ్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. గత రెండు పర్యాయాలుగా అధికార పార్టీదే చైర్మన్ పీఠం. కావడంతో ఇదే ఆనవాయితీ ఈసారి కూడా కొనసాగుతుందనే చర్చ జరుగుతోంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారానే పట్టణం అభివృద్ధి చెందుతుందనే గొప్ప ఆలోచనతోనే పట్టణ ప్రజలు అధికార పార్టీకి పట్టం కడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

మంత్రి దామోదర గడచిన రెండు సంవత్సరాలలో అందోల్ జోగిపేటకు ప్రాంతానికి తెచ్చిన నిధులే ఇందుకు తార్కాణంగా నిలుస్తున్నాయి. కేవలం గత రెండు సంవత్సరాల్లో అందోలు జోగిపేట మున్సిపల్ పట్టణ ప్రాంతానికి సంబంధించి 200 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చి విద్యా > నిలయాలు, ఆసుపత్రి భవనాలు, పట్టణ వ్యాపారాన్ని విస్తరించేందుకు బ్రిడ్జ్, పరిపాలన భవనాలు, రోడ్ల వెడల్పు, మినీ ట్యాంక్ బండ్ వంటి చారిత్రాత్మక పనులతో అందోలు జోగిపేట ప్రాంతాన్ని మంత్రి దామోదర రాజన్నరసింహ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారు. విజ్ఞత గల అందోలు జోగిపేట ఓటర్లు అభివృద్ధికి పట్టం కడతారని సామాన్యప్రజలు విశ్వసిస్తున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ఆనవాయితీ అందోల్జోగిపేట ప్రాంతంలో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికలో ఓ ఆనవాయితీ కొనసాగుతోంది. అందోలు, జోగిపేట రెండు గ్రామపంచాయతీలను నగర పంచాయతీగా కలిపినప్పటి నుండి ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. జోగిపేట ప్రాంతం నుండి చైర్మన్ ఎన్నిక జరిగితే.. అందోలు నుండి వైస్ చైర్మన్ ఉండాల్సిందే.



అందోలులో అధికారం ఏ పార్టీదైనా గత రెండు పర్యాయాలుగా ఇదే ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. మొదటిసారి 2014లో జరిగిన నగర పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ వార్డులు దక్కించుకోవడంతో జోగిపేట ప్రాంతం నుండి కవిత సురేందర్ గౌడ్ చైర్మన్ కాగా, అందోలు ప్రాంతం నుండి వైస్ చైర్మన్ గా తుడుం రాములు ఎన్నుకోబడ్డారు. ఆ తర్వాత రెండవసారి 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు దక్కించుకున్నా చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల విషయంలో పాత ఆనవాయితీనే కొనసాగించింది. జోగిపేట ప్రాంతానికి చెందిన పార్టీగూడెం మల్లయ్య చైర్మన్ పదవికి ఎంపిక అవగా, అందోలు ప్రాంతానికి చెందిన మ్యాథరి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అయితే ఈసారి ఈ ఆనవాయితీ ఈసారి కొనసాగనుందా? లేదా? అనేది ఫిబ్రవరి 13న తేలనుంది. ఇదిలా ఉంటే నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు వారి వారి వార్డుల్లో పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

బంగ్లోస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి బంగ్లోస్ ప్రాంతంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగ్లోస్ నందు గత 25 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకొర మస్టర్లతో చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని కొత్త వారిని తీసుకోవద్దని డిమాండ్ చేశారు. కార్మికులకు మెరుగైన వైద్యం సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రతినెలా ఏడో తారీఖున జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగూడెం కార్పొరేట్ సెక్రెటరీ ఎడ్ల రాకేష్ , సామంతల విజయ్, నాగరాజు, వెంకటేష్, సరోజ, రోజా, కోటేశ్వరి, దేవి, శిరీష, మంజుల, అస్లీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఏఎస్ఐ పంపరి చంద్రశేఖర్

దశ ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా పంపరి చంద్ర శేఖర్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఎ.ఎస్.ఐ గా పనిచేసిన పంపరి చంద్రశేఖర్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసిన పాషా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. గతంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన చంద్ర శేఖర్ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఇదే పోలీస్ స్టేషన్ కు ఏ ఎస్ ఐ గా బదిలీ పై వచ్చారు. కానిస్టేబుల్ నుండి ఏ ఎస్ ఐ వరకు విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన చంద్ర శేఖర్ పోలీస్ ఉన్నత అధికారుల మన్ననలను పొంది పోలీస్ శాఖ ద్వారా ప్రశంసలు పొందారు.

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫారాలు

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

దశ, అందోల్-జోగిపేట సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలబరిలోనిల్చిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బి ఫామ్స్ లు అందచేసిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఇరవై వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వారికి అందోల్ జోగిపేట్ పట్టణ ప్రజల ఇష్టదైవమైన శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అభ్యర్థులకు బి ఫారాలను అందజేశారు. అనంతరం పట్టణ అభివృద్ధి కి కంకనబద్ధులమై ఉంటామని నీతి నిజాయితీగా పనిచేస్తూ పట్టణ ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుంటామని అభ్యర్థులతో ప్రమాణం చేయించారు. కె సి ఆర్ మార్గదర్శకత్వంలో అందోల్ జోగిపేట్ అభివృద్ధి కి పాటుపడతామని ప్రమాణం చేశారు.ఒకటవ వార్డు మన్నే చక్రపాణి, రెండవ వార్డు జిన్న విజయ్ కుమార్, మూడవ వార్డు పస్తం ప్రవీణ్, నాల్గవ వార్డు మల్కల మాదవి, ఐదవ వార్డు తాలుక విజయ లక్ష్మి, అరవ వార్డు రొయ్యల నాగ రాణి, ఏడవ వార్డు మహ్మద్ షకీల్ ఖురేషి, ఎనిమిదవ వార్డు రాచకొండ నాగ రత్నం గౌడ్, తొమ్మిదవ వార్డు హన్మంత్ రావు పెట శోభ నారాయణ గౌడ్, పదవ వార్డు చౌరీ గారి విజయ లక్ష్మి,పదకొండవ వార్డు బీర్ల లత,పన్నెండవ వార్డు అల్లే విద్య, పదమూడవ వార్డు పట్లురి శివ శేఖర్, పద్నాల్గవ వార్డు పల్లె నాగ జ్యోతి,పదిహేనవ వార్డు మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ , పదహారవ వార్డు గాజుల రవి కుమార్ , పదిహేడవ వార్డు కడపత్ గణేష్, పద్దెనిమిది వార్డు కట్టెల నాగ జ్యోతి ,పందొమ్మిది గడిండ్ల భారతి విఠల్ గౌడ్, ఇరువై వార్డు డాకురి బుగుడాల నాగ భూషణం వీరి అందరినీ క్రాంతి కిరణ్ మరియు ఎన్నికల పరిశీలకులు నరహరి రెడ్డీ అభినందించినారు

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి..

- బాపన్ బావి తండా సర్పంచ్ బికోజి
- సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

దశ,తుంగతుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని బాపన్ భావి తండా సర్పంచ్ బి.కోజి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాపన్ బావి తండా గ్రామంలో గిరిజన మహిళకు సుమారు 100 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో కోళ్లు బర్రెలకు ఉచిత ప్రభుత్వ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వం హయంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినకా అభివృద్ధి జరిగిందని అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, ఉప సర్పంచ్ సాయిరాం, వి ఏ వోలు ఉమా, రజిత, వెటర్నరీ డాక్టర్ రవి ప్రసాద్, నరేష్, రాము, గ్రామ గిరిజన మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్!

- ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే!
- ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు
- ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.

దశ, సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా? వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (TSEC) ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది

మల్లారెడ్డిపేట సర్పంచ్ పాలకవర్గానికి ఘన సన్మానం

దశ రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిల భారత యాదవ మహాసభ గంభీరావుపేట్ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని,ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్, బురవేణి రాజు యాదవ్, ఎక్కల దేవి చంద్రం యాదవ్,యాదవ సంఘం మల్లారెడ్డిపేట అధ్యక్షులు బండ దేవరాజు యాదవ్, వార్డు మెంబర్లు మౌనిక యాదవ్,చేకూటి పెద్ద అంజయ్య యాదవ్, శ్రవణ్ యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్,గుడికడి శ్రీకాంత్ యాదవ్, కొమురయ్య, అరవింద్, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి అరుణ కుమారి

- మద్దతుగా బత్తిని మౌనిక నామినేషన్ ఉపసంహరణ

దశ, అందోల్-జోగోపేట అందోల్-జోగిపేట్ మున్సిపల్ ఎన్నికలలో మూడో వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బత్తిని మౌనిక మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆమె పోటీ నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ కుమార్ కి పూర్తిస్థాయి మద్దతు ప్రకటించి, ఆయన విజయానికి కృషి చేస్తానని తెలియజేశారు.బత్తిని మౌనిక తనకు మద్దతు తెలిపినందుకు అభ్యర్థిని అరుణ కుమారి ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురోత్తమ్ రెడ్డి, పెండ్యాల రాములు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి ఆశీస్సులతో 3వ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మర్రి అరుణ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మర్రి అరుణ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు సదాశివుడు, కుమార్, అవినాష్, సతీష్, ప్రశాంత్, శివకుమార్, వెంకటేష్, సంతోష్, జోగినాథ్, చాపల మహేష్, ఎల్లప్ప, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వేగం

- పెండింగ్ పనులపై హౌసింగ్ ఎండీ కీలక ఆదేశాలు

దశ, సంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (MD) గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించిన ఆయన, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం కావాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులను విడుదల చేస్తోందని ఎండీ వెల్లడించారు. ఇళ్ల నిర్మాణ దశలను బట్టి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి, వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. నిధుల కొరత లేదని, కేవలం పనుల నిర్వహణలో వేగం పెంచడమే ప్రస్తుత లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల పేదల సొంతింటి కల త్వరగా నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాకు మంజూరైన ఇళ్ల గణాంకాలను పరిశీలిస్తే, మొత్తం 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో ఇప్పటివరకు 8,081 ఇళ్ల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది. ఇందులో వివిధ దశల్లో ఉన్న 6,549 ఇళ్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన ఇళ్లను కూడా త్వరలోనే గ్రౌండింగ్ చేసి పనులు మొదలుపెట్టాలని గౌతమ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాంకేతిక కారణాల వల్ల ఆగిన పనులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి, అర్హులైన పేదలకు గృహప్రవేశం కల్పించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎండీ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశం జిల్లాలోని గృహనిర్మాణ పనులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. పర్యవేక్షణ పెంచి నాణ్యతతో కూడిన ఇళ్లను నిర్మించాలని అధికారులు నిర్ణయించారు.

అందోల్ జోగిపేట మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

❖ *25 నెలల్లో కేవలం అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి 250 కోట్ల నిధులు*

దశ, సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో మరో 320 కోట్ల అభివృద్ధి పనుల కొరకు మంత్రి దామోదర రాజనరసింహ ప్రభుత్వానికి పంపిన ప్రపోసల్స్ కి త్వరలో గ్రీన్ సిగ్నల్ రూపురేఖలు మారనున్న అందోల్ జోగిపేట మున్సిపాలిటీఅందోల్-జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల అధికారిక జాబితాను ప్రకటించడమైనది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా,సుమారు 16,550మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగల అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అందోల్-జోగిపేట్ ప్రాంతంలో ఇప్పటికే కొనసాగుతున్న, మంజూరైన మరియు రాబోయే కీలక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నాము.

మంత్రి దామోదర్ రాజనరసింహ కృషితో మంజూరై కొనసాగుతున్న అభివృద్ధి పనులు

- జోగిపేట్ నుంచి అజ్జమర్రి వరకు రహదారి అభివృద్ధికి రూ.80 కోట్లు
- సంగుపేట నుంచి అన్నసాగర్ వరకు డివైడర్ లైట్లతో కూడిన 4 లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.20 కోట్లు
- అంబెడ్కర్ చౌరస్తా నుండి మధ్యరంగం, NH-161 వరకు రోడ్డు విస్తరణ
- ఎంపీడీఓ కార్యాలయ పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.20 కోట్లు
- కొత్తమున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణానికి రూ.6 కోట్లు
- 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు (దీనిలో 50 పడకల మాతా-శిశు సంరక్షణ MCH విభాగం)కు రూ.60 కోట్లు
- నర్సింగ్ కళాశాల స్థాపనకు రూ.43 కోట్లు
- రూ.2 కోట్లతో వివేకానంద పార్క్ అభివృద్ధి
- రూ.2 కోట్లతో అందోల్ చెరువు సుందరీకరణ
- రూ.5 కోట్లతో చెరువు ఒడ్డున సాంస్కృతిక (కల్చరల్) భవనం నిర్మాణం
- రూ.5.75 కోట్లతో RDO కార్యాలయం & నివాస సముదాయం నిర్మాణం
- రూ.2 కోట్లతో మున్సిపల్ ప్రవేశద్వారం వద్ద (సంగుపేట అండర్‌పాస్) వెల్‌కమ్ ఆర్చ్ నిర్మాణం
- రూ.1.5 కోట్లతో ICDS భవనం నిర్మాణం అయింది

పూర్తి అయిన విద్యా రంగ అభివృద్ధి (సుమారు రూ.6 కోట్లు):

- పాలిటెక్నిక్ కళాశాల, KGBV, గురుకుల పాఠశాలలలో మైనర్ రిపేర్లు
- బాలికలకు వంటశాలలు, డార్మెటరీలు, వాష్‌రూములు, టాయిలెట్ల పునరుద్ధరణ

పూర్తి అయిన పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి

- 20 వార్డులలో CC రోడ్ల నిర్మాణం
- జోగిపేట్ మెయిన్ రోడ్డుకు రెండు వైపులా CC రోడ్ల నిర్మాణం
- అదే మార్గంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు

మంత్రి గారి కృషితో త్వరలో ప్రారంభమయ్యే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

- ఇంటి స్థలం లేని వారికోసం NH-161 పక్కన 15 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్న లేఅవుట్‌లో ఇందిరమ్మ ప్లాట్లు
- ఇంటి స్థలం ఉన్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- అన్ని వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ
- కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పన
- వృద్ధాప్య పింఛన్లు - అర్హులైన వృద్ధులకు ఆర్థిక భరోసా
- దివ్యాంగుల పింఛన్లు - ప్రత్యేక అవసరాలున్న వారికి గౌరవప్రదమైన జీవనం

ఈ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రహదారులు, పరిపాలన, ఆరోగ్యం, విద్య, పట్టణ సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక భద్రత వంటి అన్ని రంగాలు సమగ్రంగా బలోపేతం కానున్నాయి. ప్రజాసమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల విస్తరణ, పారదర్శక పాలనతో పాటు సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ప్రజల విశ్వాసం మరియు ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి, అందోల్-జోగిపేట్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది.

లాలాగూడ ఇన్స్పెక్టర్ను కలిసిన తార్నాక పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు

దశ ఓయూ: ఇటీవల నూతనంగా లాలాగూడ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన టి. అశోక కుమార్ను పీఎస్లో తార్నాక డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫ్రెండ్లీ పోలిసింగ్కు, శాంతిభద్రతల పరిరక్షణకు తామంతా సహకరిస్తామనీ ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్. గడిపె సుదర్శన్, రెవరెండ్ ఎం. శ్యామ్ డేవిడ్, అజరయ్య మోజెస్, మనోహర్, రెవరెండ్. జి. బ్రెయినార్డ్ తదితరులున్నారు. నీ హద్దులు మీరి అమ్మ, చెల్లి అని తేడా తెలియకుండా మాట్లాడే నాయకులను ప్రజలు రానున్న రోజుల్లో అంద పాతాళలోకి తొక్కేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలను ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వేణు, సైదులు, కళ్యాణ్ , విష్ణు ,మహేష్ ,నరేందర్, రాం ,హరీష్, పవన్ ,మహేష్ , రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటు వేయండి

❖ *కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ను బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడి*

❖ *ఇంటింటికి తిరుగుతూఎన్నికల ప్రచారం తుపాకుల మీనా సునీల్ కుమార్*

దశ, అందోల్-జోగిపేట: ఆందోల్ జోగిపేటమున్సిపాలిటీల తొమ్మిది వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటికి వెళ్లి"చేయి" గుర్తుకే ఓటు వేయాలని వార్డులో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించుకుంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య& సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు"దామోదర రాజనర్సింహ" ఆందోల్ జోగిపేటలో ఎన్నో కోట్ల రూపాయల పనులను చేపడుతున్న సంగతి మీ అందరికీ తెలిసిందే అందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఇంకా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అలాగే మన ఆందోల్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మన ప్రియతమా మంత్రివర్యులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన(20) మంది అభ్యర్థులను మంది గెలిపించుకుంటేఆందోల్ జోగిపేటలో ఉన్న ఇరవై వార్డులు అభివృద్ధి చెందుతాయని ఓటర్లుకు ప్రజలు వివరిస్తూ అందరూ ఆలోచించి అభివృద్ధి ప్రదాత మన నాయకులకి కానుకగా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో:తుపాకుల సునీల్ కుమార్, శేఖర్, కన్నా అనిల్ రాజ్, పుట్నాల బాలరాజ్, అప్సర్,రామచందర్, ప్రణీత్,రాజు,మహేష్ సుధాకర్,మహబూబ్, అలీఖాన్,కరీనా,ఆస్మా వినోద,చంద్రకళ తదితర వార్డుకు సంబంధించిన పెద్దలు యువకులు పాల్గొన్నారు.

పదో వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రచారం

❖ *హస్తం మన నేస్తం*

❖ *మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించండి*

❖ *పదో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్*

దశ, అందోల్- జోగిపేట సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లో అందోల్జోగిపేట మున్సిపాలిటిల జోరుగా ఊపందుకుంది పది ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే చేసి చూపిందని పదవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్ కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోపే చేసి చూపిందని వివరించారు. కాం గ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆమె ఓటర్లను ప్రజలను కోరారు. ప్రచారంలో భాగం గా పదవ వార్డులో పర్యటిస్తుండగా మహి ళలు, యువకులు, భారీ భారీ సంఖ్యలో ఆమె వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ఇప్పటికే పదవ వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు 22 మంజూరు చేయించడం జరిగిందని వారు తెలిపారు.

మంజూరైన ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఇంకా కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత మాదని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో వార్డు ప్రజలు, స్థానికులు గెలిపించాలని ఆమె కోరారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎన్నికలలో గెలిపిస్తే ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోనే పదవ వార్డును మరింత బాధ్యతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్, నవీన్, షేక్ బాబా,రామచందర్, అనిల్ రాజ్, శీను, శ్రీశైలం, వార్డు మహిళలు, వార్డు యువకులు, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

❖ *టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్*

దశ రాజన్న సిరిసిల్ల : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేదని వాపోయారు. బడ్జెట్‌లో చేసిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల విషయంలో వారు నోరు మెదపలేని దయనీయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని కూర్చోవడం సిగ్గుచేటు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.అదే టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు పార్లమెంటులో ఉంటే తెలంగాణకు ఈ స్థాయిలో అన్యాయం జరిగేది కాదని గుర్తు చేశారు. బడ్జెట్ ప్రసంగాలు ఎంత గొప్పగా చేసినా, పేదలుమధ్యతరగతి ప్రజలకు విద్య మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. ఫీజులు, విద్యా ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులకు ఊరట కలిగించే ఒక్క నిర్ణయం కూడా ఈ బడ్జెట్‌లో లేదని విమర్శించారు. విద్యారంగ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బడ్జెట్‌ను పునఃసమీక్షించి, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను వెంటనే మంజూరు చేయాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరెల్లి వినయ్, మహమ్మద్ అమీర్, కుర్ర విష్ణు,సోహెల్, షైక్ షోయిబ్ అక్తర్, పల్లపు మని తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

❖ *జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు*

దశ, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ములకలపల్లి, అశ్వరావుపేట మండలాల్లోని పలు జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగ పరీక్షల నిర్వహణ విధానం, ప్రయోగశాలల ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు నమోదు, ప్రశ్నపత్రాల భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం అశ్వరావుపేట మండలంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేసి పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. రెండవ రోజు నిర్వహించిన ప్రయోగ పరీక్షల హాజరు వివరాలను సమీక్షించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 1,295 మందిలో 1,263 మంది హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,386 మందిలో 1,207 మంది హాజరుకాగా 179 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం పరీక్షలకు 2,681 మందికి గాను 2,470 మంది హాజరై 211 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 880 మందిలో 861 మంది హాజరుకాగా 19 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,365 మందిలో 1,308 మంది హాజరుకాగా 58 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2,245 మందికి గాను 2,169 మంది హాజరై 77 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

ప్రయోగ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు.

ఖబర్దార్ సాయిజెన్ శేఖర్ దౌర్జన్యాలు మానుకో..

❖ *కార్పొరేటర్ భర్తను వెంటనే అరెస్ట్ చేయాలి..*

దశ ఓయూ: నాచారం డివిజన్ స్థానిక కార్పొరేటర్ భర్త ఆకృత్యానికి, అసహనానికి, ప్రజలలో రోజురోజుకు వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక బిజెపి నాయకులు గోపాల్ గౌడ్ కి పెరుగుతున్న ప్రజా ఆధరణను జీర్ణించుకోలేక చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ గోపాల్ గౌడ్ కి మద్దతుగా, సంఘీభావం తెలపటానికి గోపాల్ గౌడ్ నివాసానికి విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి దాడి చేసి దూర్భాషలాడిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను కోరిన ఉప్పల్ నియోజకవర్గం బిజెపి నాయకులు.ఈ సందర్భంగా ఉప్పల్ కన్వీనర్ దేవసాని బాలచందర్, రైల్వే బోర్డు మెంబర్ లక్ష్మణ్ గౌడ్,రవీంద్ర సాగర్,నాదం,మల్కా ప్రకాష్ మాట్లాడుతూ అధికార గర్వంతో విర్రవీగుతూ నోటికి హద్దు లేకుండా విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్న సాయిజెన్ శేఖర్ ఆగడాలను అరికట్టాలని, పోలీస్ యంత్రాంగం సాయిజెన్ శేఖర్ పై తగిన చర్యలు తీసుకోవాలని న్యాయంగా వ్యవహరించాలని అధికార ఒత్తిళ్లకు లొంగకుండా నిస్పక్షపాతంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, లక్ష్మణ్ గౌడ్, నాదం, అంబటి వెంకటాచలం, శ్రీధర్, శాంతి కిరణ్,రవీంద్ర సాగర్, రాంప్రదీప్,సత్తిబాబు,రాం చందర్,నాచారం డివిజన్ బిజెపి నాయకులు మల్కా ప్రకాష్ ఉదయ్ రెడ్డి, చంద్రమౌళి, రాజిరెడ్డి,మోహన్ రెడ్డి, అభిషేక్,అన్వర్,ప్రతాప్ రెడ్డి,కిషోర్, శ్రీనివాస్ యాదవ్,మంజులవాణి, అరుణ,కళావతి లావణ్య, పార్వతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.